పగలంతా మండిపడిన సూర్యుడు మొహం కందగడ్డలా మార్చుకొని పశ్చిమానికి జారుకున్నాడు.

సాయంత్రం అయిదు కావొస్తున్నా తగ్గని వడగాలి తాపాన్ని తట్టుకుంటూ ఆఫీసులువదలి బయటపడినజనం బస్సుస్టాపులలో పడిగాపులు పడసాగారు.

అప్పుడే ఆఫీసునుండి బయటకు నడచిన సుందరం ఒక్కక్షణం రోడ్డు మీద నిలబడి చుట్టూ పరికించి చూసి గుండె నిండా గాలి పీల్చి వదిలాడు. జేబులోని చేతికి సిగరెట్టు తగలకపోవటంతో అతని కాళ్ళు రోడ్డు కవతల వైపుగావున్న కిళ్ళీ బడ్డీవైపు దారి తీశాయి.

సిగరెట్టు ముట్టించి రిలాక్స్‌గా పొగ వదులుతూ యధాలాపంగా ప్రక్కకు తిరిగిన సుందరానికి రంగు రంగుల బొమ్మలతో, వెండితెరల తారలతో వెలిగిపోతూ వ్రేలాడుతున్న పత్రికలు కనుపించాయి.

ఏదో గుర్తుకురాగాత్రుళ్ళిపడి ఒక్కసారిగా తన రిస్టు వాచి వంక చూసుకున్నాడు సుందరం. తెల్లని ఆ డయిలులో ఒక ప్రక్కగా పదిహేదో తారీఖు కనుపించటంతో మరింత త్రొట్రుపడ్డాడు. తను వారపత్రిక కథల పోటీకి కథ వ్రాయవలసివున్న సంగతి పనుల ఒత్తిడిలో మరుగున పడిపోయింది. ఇక తనకున్నది పదిహేను రోజులు గడువు మాత్రమే. పోయిన సంవత్సరం మూడవ బహుమతి వరకు అందుకోగలిగాడు కాని ఈసారి మొదటి బహుమతి అందుకోవాలని నిర్ణయించుకున్నాడు సుందరం.

ఆ ఆలోచన మనసులో మెదలగా అతనిలో ఉత్సాహం పరవళ్ళు తొక్కింది. ఎన్నో కథల ప్లాట్లు అతని బుర్రలో సినిమా రీళ్ళలా గబగబా తిరగసాగాయి. కాని ఏదీ తనను ఆ బహుమతి చేరువకు చేర్చలేవనిపించింది. ఈసారి కథాంశాన్ని ఎన్నుకోవటంలోనే వైవిధ్యాన్ని చూపించాలి. ఇక రచనాశైలి, శిల్పం విషయాలలో కొత్త పోకడలను అనుసరించాలి అనుకున్నాడు సుందరం.

ఇంతలో సిటీబస్సు రావటంతో అతని ఆలోచనా పరవడికి ఆనకట్ట పడింది. బస్సు ఎక్కి కూర్చున్న సుందరాన్ని తన ప్రక్కనే కూర్చున్న వ్యక్తి చేతిలోని ఈవినింగ్ ఎడిషన్ మెయిన్ హెడ్డింగ్ "నడిబొడ్డులో గూండాల స్వైరవిహారం" అతన్ని తీవ్రంగా కలవర పరిచింది.

"ఇంత విచ్చల విడిగా సాగుతున్న దురాగతాల్ని ప్రభుత్వం ఆపలేక పోవటం శోచనీయం" వెనుక సీట్లో కూర్చున్న వ్యక్తి వాపోయాడు తన ప్రక్కనే కూర్చున్న తన్ని ఉద్దేశిస్తూ.

"అవును గుర్తించ వలసిన విషయమే కాని వారి సాయంలేకుండా ఈరోజున ఏ రాజకీయ పార్టీ మనుగడ సాగించటంలేదన్న విషయాన్ని మనం మరచిపోకూడదు" అన్నాడు ప్రక్కనున్న వ్యక్తి.

ఆ సంభాషణను వింటున్న సుందరం మనసులో చక్కని ఆలోచనచోటు చేసుకుంది అవును రౌడీ, గూండా, దాదా...ఏ పేరుతో పిలిచినా వారి ప్రవర్తన ఒకటే. ఈ రోజున సంఘంలో వారిపట్లగల న్యూనతాభావం ఒకటి. ఇటువంటి పరిస్థితులలో వారి జీవన విధానాన్ని చూపుతూ చక్కని కథ వ్రాయటం సమయోచితంగా వుంటుంది. అందుకు వారి నిజ జీవితాలకు మరింత దగ్గరగా చేరువై సరియైన అవగాహనతో వ్రాయాలనిపించింది సుందరానికి.

* * *

బస్సు దిగిన సుందరానికి అంతా అగమ్యగోచరంగా తోచింది. తను ఈ సిటీలో గత పదమూడు సంవత్సరాలుగా వుంటున్నా ఎన్నడూ తను ఈ ప్రదేశానికి రావలసిన అవుసరం పడలేదు. జేబులోని కాగితాన్ని బయటకుతీసి స్నేహితుల ద్వారా తెలుసుకుని వ్రాసుకున్న గుర్తుల ప్రకారం ముందుకు నడవసాగాడు సుందరం.

అదంతా స్లమ్ ఏరియా కావటంతో ఎక్కడ చూసినా గుడిసెలు, సగం విరిగిన సిమెంటు రేకులతో కప్పబడి తలుపుల స్థానంలో గోనె పట్టాలు కట్టిన ఇళ్ళు, ఇరుకు సందులు. ఆ సందులలోనే విశ్రాంతి తీసుకుంటున్న తోపుడు బళ్ళు. ఆ దుమ్ములోను, ధూళిలోను ఆడుకుంటున్న పిల్లలు. వీధి మొగలోని నీళ్ళ పంపు




దగ్గర కుండం చప్పుళ్ళతో బిజీగా తిరిగే రక రకాల మనుషులతో వారిచే సృష్టించబడి అరుపులతో వింత శబ్దాలతో వేరే లోకంలోకి వచ్చామా అన్నంత అనుభూతి కలిగించింది సుందరానికి.




"బాబూ! రంగదాసుగారిల్లేది ?" రోడ్డు ప్రక్కనే ఆడుకుంటున్న పిల్లల్లో కొంచెం పెద్దగా కనిపించిన కుర్రవాణ్ణి పిలిచి అడిగాడు సుందరం.



ఆడుకుంటున్న వాడల్లా ఆగి సుందరం వంక అదోలా చూసిన కుర్రవాడు ఏదో అర్థమైన వాడిలా తలవూపుతూ "ఈ సందు చివరివరకు వెళ్ళి ఎడంచేతి ప్రక్కగా తిరిగితే వచ్చే మూడో ఇల్లే" చెప్పాడు కుర్రవాడు.





# స్టేటస్

'సంస్కారం'

అంత త్వరగా ఇల్లు దొరుకుతుందనుకోని సుందరానికి ఆశ్చర్యం కలిగింది. ఏ విషయంలోనైన మనిషి పొపులారిటీ ఎదుట వ్యక్తికి ఒక్కొక్కప్పుడు ఎంత ఇబ్బందిని కలిగిస్తుందో అదే మరో సందర్భంలో అంతటి సౌలభ్యాన్ని కలిగిస్తుంది.

ఇంటి దరిదాపుల్లోకి చేరిన సుందరం మరింత ఆశ్చర్యానికి లోనయ్యాడు. ఆ లొకాలిటీకి తగట్టుగానే వుంటుందనుకున్న ఇల్లు పరిచారికల మధ్య రాచకన్యలా, కల్లోల సంద్రంలో ఠీవిగా నిలిచిన ఓడలా తగినన్ని హంగులతో దర్శనమిచ్చింది. గేటు బయట నిలబడి 'ఏగా' పిలవాలా అని సంశయిస్తూ తటపటాయిస్తున్న సుందరాన్ని–

"ఎవరు కావాలండి మీకు?"

అప్పుడే గుమ్మంలోకి వచ్చిన పదహారేళ్ళ అమ్మాయి పలకరింపుతో నిదుర నుంచి మేల్కొన్న మనిషిలా తత్తరపడుతూ "రంగదాసు గారిల్లు ఇదేనాండి" అడిగాడు సుందరం.

"అవును ఇదే రండి కూర్చోండి!" అంటూ లోనికి ఆహ్వానించింది ఆమె లోపలిగదిలోకి దారితీస్తూ.

గదిలోకి అడుగుపెట్టిన సుందరానికి ఎంతో అందంగా అలంకరించబడిన ఆ గది, ఆ గది లోని సామాగ్రి అసలు తనకు కావలసిన 'రంగదాసు' ఇయనేనా అన్న అనుమానం కలిగించింది.

క్రొత్తగా బిడియంగా ఫీలవుతూ గదిని పరిశీలిస్తూ కూర్చున్న సుందరం డోర్ కర్టెన్ తొలగించుకొని రంగదాసు లోనికి రావడంతో రేచి విష్ చేశాడు.

"కూర్చోండి!...కూర్చోండి!" తన రాకతో లేచి విష్ చేసిన సుందరానికి ఆదరంగా కుర్చీని చూపించాడు రంగదాసు.

"మన్నించండి! రంగదాసు దాదాగారంటే మీరే కదూ?" అడిగాడు సుందరం.

"అవును" సమాధానమిచ్చాడు రంగదాసు.

ఎంతో క్రూరంగా కనిపించే హావభావాలతో చూడటానికే దడపుట్టించే ఆహార్యంతో వుంటాడనుకొని ఊహించిన రంగదాసు కేవలం పైజమా లాల్చీతో సన్నగా పొడుగ్గా నిర్మలమైన మొహంతో చిరునవ్వును చిందిస్తూ కనిపించటం సుందరాన్ని ఆశ్చర్యానికి గురి చేసింది. అంతలోను ఎంతో రఫ్‌గా, సంస్కారహీనంగా ప్రవర్తిస్తాడనుకున్న మనిషి ఆదరంగా ఆహ్వానించటంతో అనుకోని సంఘటన ఎదురైనందున కలిగే తత్తరపాటును కప్పిపుచ్చుకుంటూ—

"నా పేరు సుందరం. "సవ్యసాచి" కలం పేరుతో రచనలు చేస్తూవుంటాను. బహుశ నా రచనలు మీరు చదివివుంటారని భావిస్తాను" అన్నాడు సుందరం ఉపోద్ఘాతంగా.

"పేరు వినటం జరిగింది కాని బిజీలైఫ్ మూలంగా పత్రికలు చదవటం నాకు సాధ్యపడదు" అన్నాడు రంగదాసు.

"చూడండి రంగదాసుగారు! నా రచనా వ్యాసాంగానికి అవసరమైన కొంత సమాచార సేకరణ కొరకు మీవద్దకు వచ్చాను. దాదాలను వారి జీవన విధానాన్ని, సంఘంలో వారి స్థితిగతులను క్రోడీకరించి అదే ఇతివృత్తంతో చక్కని కథారూపంలో దాదాలను వెలుగులోకి తేవాలనేదే నా అభిలాష. అదే సందర్భంలో మీనుంచి సహకారాన్నాశిస్తూనేనడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారని భావిస్తాను" అన్నాడు సుందరం.

"అడగండి. నాకు తెలిసిన సమాధానాలు చెప్పటానికి నాకెట్టి అభ్యంతరం వుండదు."

"చాలా థాంక్స్ !"

"ఇందులో కృతజ్ఞతలకుతావుంటుందనుకోను నగ్న సత్యాల్ని బయటకు లాగాలని, చీకటి బ్రతుకులకు వెలుగు చూపాలనీ ప్రయత్నించే మీకు అదే బాటలో పయనించే నా సహకారం తప్పక వుంటుంది" అన్నాడు గంభీరంగా రంగదాసు.

"రౌడీ, గూండా, దాదా ఇత్యాది పేర్లతో పిలువబడే మీరు ఈ రొంపిలో ఎందుకు దిగారు ?"


"కావాలని ఎవరూ బురదలో అడుగు వేయరు. కాగా వృత్తి ఏదైనా నీతినియమాలు విస్మరించనంతకాలం ఏ వృత్తి కుండవలసిన గౌరవం దానికి తప్పకుండా వుంటుందని నమ్మే వాళ్ళలో నేనూ ఒకడిని."

"అటువంటప్పుడు ఇంతకంటే మంచి వృత్తిని స్వీకరించవచ్చు కదా ?"

"మంచి-చెడు అనేది మనం ఆచరించే పద్ధతిమీద ఆధారపడివుంటుందే తప్ప ఆవృత్తి మీద కాదు. ఉదహరణకు ఒక చిల్లర దుకాణాన్ని తీసుకుందాం. సరియైన వస్తువును పరిమితమైన లాభంతో అమ్మి వ్యాపారం చేయటం ఎంతమాత్రం తప్పనిపించుకోదు. కాని నకిలీ వస్తువును అంతకంటే తక్కువ ధరకు అమ్మినప్పటికి అది దోపిడి, ద్రోహం కాక మానదు. ఇక్కడ అమ్మటం అనే వృత్తి సరియైనది కాకపోలేదు కాని దాన్ని సానుకూలంగా తీసుకొని నీతిబాహ్యమైన పనికి ఒడిగట్టటమే గర్హనీయం. మావృత్తిలో కూడ కొన్ని నీతినియమాలు కట్టుబాట్లువుంటాయనేది

అన్యాయాన్ని ఎదిరించటానికి ఒక సైనికునికి కావలసిన ధైర్య సాహసాలు ప్రదర్శించవలసి వుంటుందనే సత్యాన్ని మీరు మరువకూడదు."

"ఎంతో తెలివిగా ఇస్తున్న మీ సమాధా








## దొందూ దొందే

పదేళ్ళుగా చిత్రసీమలో వున్న ... ఇద్దరు హీరోయిన్స్‌ని ఇటీవల ... వివాహం చేసుకున్న ఇద్దర ... హీరోలు మందు కొడుతున్నారు ...

"మీ ఆవిడ పక్క లో ... ఇచ్చేంత సుఖం ఇంకెవరూ ఇవ్వ... లేరు" చెప్పాడు మొదటి ... నటుడు.

"డామిట్! మీ ఆవిడని అ... మానిస్తున్నావ్!" చెప్పాడు ... రెండో నటుడు వెంటనే.

—కిష...

లను బట్టి మీరు విద్యావంతులని చెప్పకనే ... స్తూంది. అటువంటి మీరు చక్కని స... జీవితం గడుపుతూ కూడ ఈ కూలీ ... మధ్య మురికిపేటలో నివసిస్తూవుండటం ... ర్యాన్ని కలిగిస్తూంది."

"కేవలం చదువువల్లనే సంస్కారం ... పడుతుందన్న నమ్మకం నాకు లేదు. ... బుద్ధులు, కుళ్ళితాలు, కుతంత్రాలు తెల్ల ... వెనుకున్నంత తొందరగా మురికిబట్టల ... దాగలేవు. ఒకవేళ దాగాలని ప్రయత్ని... మానాభిమానాలనే చిరుగులు వాటిని దా... చూడటానికి కలుషితంగా కనిపించే వీరి ... ల్లోని స్వచ్ఛత, మమత, మానవత నన్ను ... మనసును ఆకట్టుకొన్నాయనటం అతిశ... కాదు."

"మీ ఉనికిని చూసి బెదరిపోయే ఈ ... జాన్ని మీ వెనుక మీ గురించి ఏ... మాట్లాడే ఈ మనుషుల గురించి ... ప్రాయం ఏమిటి?"

"వారు మమ్ములను ఏ పేరుతో పి... మా యందు ఎటువంటి భావాల్ని కలి... మేము అన్యాయాన్ని ఎదుర్కొంటామే ... సంఘవిద్రోహచర్యలకు పాల్పడతామ... వాదు అర్థరహితం. అది కేవలం ... వాదులు, రాజకీయ నాయకులు మా... కితాబు. అయితే పంటపొలంలో ... మొక్కలు వుండడం ఎంత సహ... కుహనా రాజకీయ వరవడిలో స... శక్తులు తలఎత్తటం అంతే సహజం. ... మాత్రాన పంటపొలాన్ని కాలదనే... కదా!"

"మీ మంచితనాన్ని మీ సేవలను ... వాళ్ళు వున్నారంటారా ?!"

"అందులో అనుమానం ఎంతమాత్ర... ఏ వ్యక్తి సంఘంలో ఒంటరిగా జీవి...